# తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం ద్వారా శ్రేష్ఠ వ్యాపారం ..... 10-12-87

లెక్కలేనన్ని సర్వఖజానాల భండారా, సర్వశక్తుల దాత, సాగరుడైన బాబా తన యొక్క పరమాత్మ వ్యాపారధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈ రోజు సర్వఖజానాల సాగరుడైన బాబా తన పిల్లలని చూసి నవ్వుకుంటున్నారు, - సర్వఖజానాల సాగరుడైన బాబా తో వ్యాపారం చేసే వ్యాపారస్తులను అంటే వ్యాపారం చేసేవారు ఎవరు మరియు ఎవరితో వ్యాపారం చేసారు? అని. పరమాత్మతో వ్యాపారం చేసే వారి ముఖాలు చూస్తే ఎంత అమాయకంగా ఉన్నాయి కానీ ఎంత వ్యాపారం చేస్తున్నారు! వీరు ఇంత పెద్దవ్యాపారం చేసే వ్యాపారస్తులు అని ప్రపంచంవారికి అర్ధమవ్వదు. ప్రపంచంలో వారు ఏ ఆత్మలనైతే నిరాశావాదులుగా, అతి పేదవారిగా భావించి, అసంభవం అని తొలగించేసారో, ఈ కన్యలు,మాతలు పరమాత్మ ప్రాప్తికి అధికారులు అవుతారా? అని తొలగించేసారో వారిని బాబా అంటే మొదట కన్యలను, మాతలను ఇంత పెద్ద వ్యాపారం చేసే శ్రేష్టవ్యాపారస్తులుగా చేసారు. జ్ఞానకలశాన్ని బాబా మొదట కన్యలపై మరియు మాతలపైనే పెట్టారు.యజ్ఞమాతగా బీదకన్య అయిన జగదాంబ సరస్వతిని నిమిత్తం చేసారు. మాతల దగ్గర అయితే ఎంతో కొంత దాచుకున్నా సంపద అయినా ఉంటుంది కానీ కన్యలు మాతల కంటే బీదవారిగా ఉంటారు. బాబా బాగా బీదవారిగా ఉన్నవారినే మొదట వ్యాపారస్తులుగా చేసారు మరియు ఈ వ్యాపారం ఎంత పెద్దది! బీద కన్య అయిన జగదాంబను ధనదేవి లక్ష్మిగా తయారుచేసారు. ఈరోజు వరకు ఎంత కోటీశ్వరులైనా కానీ లక్ష్మీదేవిని ధనాన్ని అడుగుతారు మరియు తప్పకుండా పూజిస్తారు. సాగరుడైన బాబా తన వ్యాపారస్తులైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఈ ఒక్క జన్మ వ్యాపారం చేయడం ద్వారా అనేక జన్మలు సంపన్నంగా మరియు నిండుగా అయిపోతున్నారు. ఎంత పెద్ద వ్యాపారస్థుడైనా కానీ ధనం యొక్క వ్యాపారం లేదా వస్తువుల యొక్క వ్యాపారం చేస్తారు కానీ బేహద్‌బాబా ఒక్కరే ధనం యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు, మనస్సు యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు, తనువు యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు మరియు సదా శ్రేష్ట సంబంధం యొక్క వ్యాపారం కూడా చేస్తున్నారు. ఇటువంటి దాతను ఎవరైనా చూసారా? నాలుగు రకాలుగా వ్యాపారం చేసారు కదా? తనువు సదా ఆరోగ్యవంతంగా ఉంటుంది, మనస్సు సదా సంతోషంగా ఉంటుంది, ధనం యొక్క భండారా సదా నిండుగా ఉంటుంది మరియు సంబంధంలో నిస్వార్ధ స్నేహం ఉంటుంది. గ్యారంటీగా ఉంటాయి. ఈ రోజుల్లో ఏదైనా విలువైన వస్తువు ఉంటే దానికి గ్యారంటీ ఇస్తున్నారు 5 సంవత్సరాలు లేదా 10 సంవత్సరాలు గ్యారంటి ఇస్తారు మరియు ఇంకేమి చేస్తారు? కానీ సాగరుడైన బాబా ఎంత సమయం యొక్క గ్యారంటీ ఇస్తున్నారు? అనేక జన్మలకు గ్యారంటీ ఇస్తున్నారు. నాల్గింటిలో దేనిలో కూడా లోపం ఉండదు. ప్రజలకు ప్రజలుగా అయ్యేవారికి కూడా చివరి జన్మ వరకు అంటే త్రేతాయుగం చివరివరకు ఈ నాలుగు విషయాలు ప్రాప్తిసాయి. ఇటువంటి వ్యాపారం ఎప్పుడైనా చేసారా? ఇప్పుడైతే చేసారు కదా? పక్కాగా చేసారా లేదా కచ్చాగా ఉన్నారా? పరమాత్మతో ఎంత చౌకైన వ్యాపారం చేసారు. మీరేమైనా పనికొచ్చే వస్తువు ఇచ్చారా? విదేశీయులు సదా బాప్‌దాదా దగ్గరకి హృదయం తయారుచేసి పంపిస్తారు. ఉత్తరం కూడా హృదయం ఆకారంలో

Created by Universal Document Converter

ఉన్న చిత్రంలోనే వ్రాస్తారు, బహుమతి కూడా హృదయం ఆకారం ఉన్నదే పంపిస్తారు. అంటే హృదయాన్ని ఇచ్చేసారు కదా! ఎటువంటి హృదయాన్ని ఇచ్చారు? ఒక్క హృదయం ఎన్ని ముక్కలు అయ్యింది? తల్లి, తండ్రి, సోదరుడు, మేనమామ ఇలా ఎంత పెద్ద జాబితా ఉంటుంది? ఈ కలియుగంలో సంబంధాల జాబితా కనుక తీస్తే ఎంత పెద్ద జాబితా ఉంటుంది! 1. సంబంధాలకు హృదయాన్ని ఇచ్చేసారు 2. వస్తువులకు ఇచ్చేసారు.... హృదయం జోడించబడి ఉన్న వస్తువులు, వ్యక్తులు ఎంతమంది ఉంటారు? అన్నింటిపై హృదయాన్ని పెట్టి ముక్కలు ముక్కలుగా చేసేసుకున్నారు. బాబా అనేక ముక్కలుగా అయిపోయిన హృదయాన్ని ఒకేచోటుకి జోడింపచేసారు. మరి మీరు ఇచ్చినదేమిటి మరియు తీసుకున్నది ఏమిటి? మరియు వ్యాపారం చేసే విధి కూడా ఎంత సహజం! సెకను యొక్క వ్యాపారం కదా! బాబా అనే మాటయే విధి.ఒక మాట యొక్క విధి. దీనిలో ఎంత సమయం పడుతుంది? కేవలం మనస్సుతో బాబా అంటే చాలు సెకనులో వ్యాపారం అయిపోతుంది. ఎంత సహజమైన విధి. ఇంత చౌకైన వ్యాపారం ఈ సంగమయుగంలో తప్ప ఇక ఏ యుగంలో చేయలేరు.కనుక బాప్‌దాదా వ్యాపారస్థుల యొక్క ముఖకవళికలను చూస్తున్నారు. ప్రపంచంలో వారి ముందు ఎంత అమాయకులు ఉన్నారు కానీ ఈ అమాయకమైనవారే అద్భుతం చేసారు. వ్యాపారం చేయటంలో తెలివైన వారు కదా! ఈరోజుల్లో పెద్ద పెద్ద ప్రసిద్ధమైన ధనవంతులు ధనం సంపాదించడానికి బదులు ఆ ధనాన్ని సంభాళించే అలజడిలో ఉన్నారు. ఆ అలజడిలో బాబాను గ్రహించడానికి కూడా ఖాళీ లేదు. తమని తాము రక్షించుకోవడంలో మరియు ధనాన్ని రక్షించుకోవడంలోనే సమయాన్ని గడిపేస్తున్నారు. చక్రవర్తులే కానీ చింతతో ఉండే చక్రవర్తులు ఎందుకంటే అది కూడా నల్లధనం కదా! అందువలననే చింతతో ఉండే చక్రవర్తులు. మరియు మీరు బయటికి గుడ్డిగవ్వ కూడా లేనట్లుగా కన్పిస్తారు కానీ నిశ్చింతాచక్రవర్తులు. బీదవారిగా ఉంటూ కూడా చక్రవర్తులు. ఆదిలో సంతకం ఎలా చేసేవారు? బెగ్గర్ టూ ప్రిన్స్ అంటే బీదవారి నుండి రాజులుగా అవుతున్నాము అని చేసేవారు. ఇప్పుడు కూడా చక్రవర్తులుగా ఉన్నారు మరియు భవిష్యత్తులో కూడా చక్రవర్తులుగా అవుతున్నారు. ఈ రోజుల్లో నెంబర్‌వన్ ధనవంతులైనా కానీ వారి ముందు మీ త్రేతాయుగం యొక్క అంతిమ ప్రజలు కూడా చాలా ధనవంతులుగా ఉంటారు. ఈ రోజుల్లో ఉన్న జనసంఖ్య యొక్క లెక్కతో చూస్తే, ధనం అదే ఉంటుంది, ఇంకా దాచి ఉన్న ధనం కూడా ఉంటుంది కానీ ఎంత సంఖ్య ఉంటే అంతమందికీ ఆ ధనం పంచాల్సి ఉంటుంది కదా! మరియు సత్యయుగంలో ఎంతమంది సంఖ్య ఉంటారు? ఆ లెక్కతో చూస్తే ఎంత ధనం ఉంటుంది! ప్రజలకు కూడా అ ప్రాప్తి వస్తువు అనేది ఉండదు. కనుక చక్రవర్తులు అయ్యారు కదా! చక్రవర్తి అంటే సింహాసనంపై కూర్చోవడం కాదు. చక్రవర్తి అంటే నిండుగా ఉంటారు, ఏ అప్రాప్తి ఉండదు,లోటు ఉండదు. ఇటువంటి వ్యాపారం చేసారా? లేదా చేస్తున్నారా? లేదా ఇప్పుడింకా ఆలోచిస్తున్నారా? ఎప్పుడైనా ఏదైనా గొప్ప వస్తువు సహజంగా మరియు చౌకగా దొరుకుతుంటే ఇది మంచిదో, కాదో అని అయోమయం అయిపోతారు కదా! ఇలా అలజడిలోకి రావడం లేదు కదా? ఎందుకంటే భక్తి మార్గం వారు సహజమైన విషయాన్ని కష్టంగా చేసేసి మరియు చిత్రాన్ని కూడా అలా తయారుచేసేసారు అందువలనే ఈరోజు వరకు కూడా బాబాని ఆ రూపంతోనే వెతుకుతూ ఉన్నారు.చిన్న విషయాన్ని పెద్దదిగా చేసేసారు అందువలననే అలజడిలో పడిపోతున్నారు. ఉన్నతోన్నతమైన భగవంతుడిని కలుసుకునే విధులు కూడా చాలా [illegible],[illegible] చెప్పేసారు.

Created by Universal Document Converter

అందువలనే భక్తి ఆత్మలు కూడా ఆ చిత్రాన్ని చూస్తూ ఆలోచిస్తూ ఉన్నారు. భగవంతుడు భక్తి యొక్క ఫలితాన్ని ఇవ్వడానికే వచ్చారు కానీ భక్తి ఆత్మలు అలజడితో ఉన్న కారణంగా ఆకుఆకుకి నీరు పోయడంలోనే నిమగ్నమై ఉన్నారు. ఎంతగా మీరు సందేశం ఇచ్చినా ఏమంటారు? ఇంత ఉన్నతమైన భగవంతుడు ఇంత సహజంగా రావటమనేది జరగదు అని అంటారు. ఈ రోజుల్లో ప్రసిద్ధమైన భక్తులు, ప్రసిద్ధమైన ధనవంతులు, ఇలా ఏ పదవిలో ఉన్నవారైనా కానీ ఎవరి కార్యంలో వారు నిమగ్నం అయ్యి ఉన్నారు. అది చూసి బాబా నవ్వుకుంటున్నారు. కానీ సాధారణాత్మలైన మీరు బాబాతో వ్యాపారం చేసారు. పాండవులు పక్కాగా వ్యాపారం చేసారు కదా? డబల్ విదేశీయులు వ్యాపారం చేయడంలో చాలా తెలివైనవారు. వ్యాపారమైతే అందరూ చేసారు కానీ అన్ని విషయాలలో నెంబర్‌వారీగా ఉంటారు. బాబా సాగరుడు కనుక అందరికి ఒకేవిధంగా సర్వ ఖజానాలను ఇచ్చారు. బాబాకి ఇవ్వడంలో అయితే నెంబర్‌వారీగా ఇవ్వాల్సిన అవసరంలేదు.

ఈరోజుల్లో వినాశకారీ ఆత్మలు వినాశనం యొక్క సామాగ్రిని ఎంతగా తయారుచేసారంటే వాటి ద్వారా ఇలాంటివి కొన్ని ప్రపంచాలు వినాశనం అవుతాయి అని అంటున్నారు. బాబా కూడా నా దగ్గర ఎంత ఖజానా ఉందంటే మొత్తం విశ్వంలో ఆత్మలందరూ మీ వలె తెలివైనవారిగా అయ్యి వ్యాపారం చేసినా కూడా లెక్కలేనంతగా ఉంది అంటున్నారు. ఇప్పుడు మీ బ్రాహ్మణాత్మల సంఖ్య ఎంత ఉందో దాని కంటే కోటానుకోట్ల రెట్లు ఎక్కువ వచ్చినా కానీ తీసుకోవచ్చు. అంతగా లెక్క లేనంత ఖజానా ఉంది. కానీ తీసుకునేవారిలో నెంబర్ వస్తుంది. విశాలహృదయంతో వ్యాపారం చేసే ధైర్యవంతులు కొద్దిమందే ఉన్నారు. అందువలనే రెండు రకాలైన మాలలు పూజింపబడు తున్నాయి. ఎక్కడ అష్ట రత్నాలు మరియు ఎక్కడ 16108 లో చివరి పూస ఎంత తేడా వచ్చేసింది. వ్యాపారం చేయడంలో అందరూ ఒకేవిధంగా ఉన్నారు. చివరి నెంబర్ ఆత్మ కూడా బాబా అంటుంది. మరియు మొదటి నెంబర్ ఆత్మ కూడా బాబా అంటుంది. మాటలో తేడా లేదు. వ్యాపారం చేసే విధి కూడా ఒక్కటే మరియు ఇచ్చేటువంటి దాత కూడా ఒకే విధంగా ఇస్తున్నారు. జ్ఞానఖజానా, శక్తుల ఖజానా ఇలా సంగమయుగీ ఖజానాలు ఏవైతే ఉన్నాయో అవి అందరి దగ్గర ఒకే విధంగా ఉన్నాయి. కొందరికి సర్వ శక్తులు ఇవ్వడం, కొందరికి ఒక శక్తి ఇవ్వడం, లేదా కొందరికి ఆది, మధ్య, అంత్యం యొక్క జ్ఞానం ఇవ్వడం, కొందరికి కేవలం ఆది యొక్క జ్ఞానం ఇవ్వడం, కొందరికి ఒకే గుణం ఇవ్వడం, లేదా కొందరికి సర్వ ఖజానాలు ఇవ్వడం – ఈ తేడా చేయలేదు. అందరి యొక్క బిరుదు ఒక్కటే – ఆది, మధ్య, అంత్యం జ్ఞానం తెలిసిన త్రికాలదర్శి, మాస్టర్ సర్వశక్తివంతులు, అని. కొందరు సర్వశక్తి వంతులు, కొందరు కేవలం శక్తివంతులు ఈవిధంగా కాదు. అందరినీ సర్వగుణ సంపన్నంగా అయ్యే దేవాత్మ అని అంటారు, గుణమూర్తి అని అంటారు. ఖజానా అందరి దగ్గర ఉంది. 50సంవత్సరాల నుండి చదువుకుంటున్న వారు ఏవిధంగా జ్ఞానాన్ని వర్ణన చేస్తున్నారో అలాగే ఒక నెల నుండి చదువుకుంటున్నవారు కూడా జ్ఞానాన్ని అదేవిధంగా వర్ణన చేస్తున్నారు. ఒకవేళ ఒకొక్క గుణం గురించి, శక్తుల గురించి ఉపన్యాసం చెప్పమంటే చాలా బాగా చెప్తారు. బుద్ధిలో ఉంటేనే కదా చెప్పగలరు. ఖజానా అందరి వద్ద ఉంది కానీ తేడా ఎందుకు వస్తుంది? నెంబర్‌వన్ వ్యాపారస్తులు ఖజానాను మననంచేసి స్వయం పట్ల కార్యంలో ఉపయోగిస్తారు. ఆ అనుభవం యొక్క అధికారంతో అనుభవీ అయ్యి ఇతరులకు పంచిపెడతారు. కార్యంలో ఉపయోగించడం అంటే ఖజానాలను పెంచుకోవటం. ఒకరు, కేవలం వర్ణన చేసేవారు

Created by Universal Document Converter

మరియు రెండవవారు మననం చేసేవారు. మననం చేసేవారు స్వయం అనుభవీగా ఉన్న కారణంగా ఇతరులను కూడా అనుభవీగా తయారుచేస్తారు. వర్ణన చేసేవారు ఇతరులను కూడా వర్ణన చేసే వారిగా తయారుచేస్తారు. మహిమ చేస్తూ ఉంటారు కానీ అనుభవీగా అవ్వరు. స్వయం మహాన్‌గా అవ్వరు కానీ మహిమ చేసేవారిగా అవుతారు.

నెంబర్‌వన్ అంటే మననశక్తి ద్వారా ఖజానాల యొక్క అనుభవీగా అయ్యి అనుభవీగా చేసేవారు అంటే ఇతరులను కూడా ధనవంతులుగా చేసేవారు. అందువలన సదా వారి యొక్క ఖజానా పెరుగుతూ ఉంటుంది మరియు సమయప్రమాణంగా స్వయం పట్ల ఇతరుల పట్ల కార్యంలో ఉపయోగించటం వలన సదా సఫలతా స్వరూపంగా ఉంటారు. కేవలం వర్ణన చేసేవారు ఇతరులను ధనవంతులుగా తయారు చేయలేరు మరియు స్వయం పట్ల కూడా సమయప్రమాణంగా ఏ శక్తిని, ఏ గుణాన్ని, ఏ జ్ఞానం యొక్క విషయాలను ఉపయోగించాలో ఆ సమయంలో ఉపయోగించటం లేదు. అందువలననే ఖజానా యొక్క సంపన్న స్వరూపం యొక్క సుఖాన్ని మరియు దాత అయి ఇచ్చేటటువంటి అనుభూతిని చేసుకోవటంలేదు. ధనం ఉన్నప్పటికీ కూడా ధనం ద్వారా సుఖాన్ని పొందలేకపోతున్నారు. శక్తులున్నప్పటికీ సమయానికి ఆ శక్తుల ద్వారా సఫలతను పొందలేక పోతున్నారు. గుణాలున్నప్పటికీ కూడా సమయానుసారం ఆ గుణాలను ఉపయోగించటం లేదు. కేవలం వర్ణన చేస్తున్నారు. ధనం అందరివద్ద ఉంటుంది కానీ ధనాన్ని సమయ ప్రమాణంగా ఉపయోగించటం ద్వారానే ఆ ధనం యొక్క సుఖం అనుభవం అవుతుంది. ఈరోజుల్లో వినాశీధనవంతుల దగ్గర కూడా ధనం బ్యాంకులో ఉంటుంది,బీరువాలో ఉంటుంది లేదా దిండు క్రింద ఉంటుంది. అది స్వయం ఉపయోగించుకోరు ఇతరును ఉపయోగించుకోనివ్వరు. స్వయం లాభం పొందరు మరియు ఇతరులను లాభం పొందనివ్వరు. ధనం ఉన్నప్పటికీ సుఖాన్ని పొందలేరు కదా! ఆ ధనం దిండు క్రిందే ఉండిపోతుంది వారు చనిపోతారు. వర్ణన చేయడం అంటే ఉపయోగించు కోకపోవటం. సదా బీదవారిగానే కనిపిస్తారు. అలాగే ఈ ధనం కూడా ఒకవేళ స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల ఉపయోగించుకుండా కేవలం బుద్ధిలో ఉంచుకుంటే స్వయం అవినాశి ధనం యొక్క సంతోషంలో, నషాలో ఉండలేరు, ఇతరులకు ఇవ్వలేరు. సదా ఏం చేయాలి, ఏవిధంగా చేయాలి ........ ఈ విధి ద్వారా నడుస్తూ ఉంటారు. అందువలననే రెండు మాలలు తయారవు తున్నాయి. ఒకరు మననం చేసేవారు మరియు మరొకరు కేవలం వర్ణన చేసేవారు. మరి మీరు ఏ రకం వ్యాపారస్థులు? మొదటి నెంబర్ వ్యాపారుస్థులా లేదా రెండో నెంబర్ వ్యాపారస్థులా? ఈ ఖజానా యొక్క నియమం ఏమిటంటే-ఎంత ఇతరులకు ఇస్తారో, ఎంత కార్యంలో ఉపయోగిస్తారో అంతగా పెరుగుతుంది. వృద్ధి అవ్వడానకి విధి ఇదే. ఈ విధి పొందని కారణంగా స్వయం కూడా వృద్ధి పొందడంలేదు మరియు ఇతరుల సేవలో కూడా వృద్ధి జరగటంలేదు. సంఖ్య యొక్క వృద్ధి గురించి చెప్పటంలేదు సంపన్నంగా అయ్యే వృద్ధి గురించి చెప్తున్నాను. సంఖ్యలో అయితే చాలా విద్యార్థులుగా లెక్కలోకి వస్తున్నారు కానీ వారు ఇప్పటి వరకు కూడా యోగం అంటే ఏమిటి ? బాబాను ఎలా స్మృతి చేయాలి? అంటూ ఉంటారు. ఇప్పుడు శక్తి లేదు. విద్యార్థుల వరసలో అయితే ఉన్నారు., రిజిష్టరులో పేరు అయితే ఉంది కానీ ధనవంతులుగా అవ్వలేదు కదా! అడుగుతూనే ఉంటారు. అప్పుడప్పుడు టీచర్స్ దగ్గరకు వెళ్ళి, సహాయం చేయండి అని అడుగుతారు. అప్పుడప్పుడు బాబాతో సహాయం చేయి అని ఆత్మికసంభాషణ చేస్తున్నారు. సంపన్నంగా అవ్వలేదు

Created by Universal Document Converter

కదా! ఎవరైతే స్వయం మనన శక్తి ద్వారా ధనాన్ని పెంచుకుంటారో వారు ఇతరులను కూడా ముందుకి తీసుకువెళ్తారు. మననశక్తి అంటే ధనాన్ని పెంచుకోవటం. ధనం యొక్క సంతోషాన్ని, ధనం యొక్క సుఖాన్ని అనుభవం చేసుకోవటం. అర్థమైందా? మనన శక్తి యొక్క గొప్పతనం చాలా ఉంది. మొదట కొన్ని సైగలు చేసాను. ఇంకా మననశక్తి యొక్క విశేషత ఇక ముందు చెప్తాను. పరిశీలన చేసుకునే పని ఇస్తూ ఉంటాను. మరలా ఫలితం తెలిసిన తర్వాత ఈ విషయం మాకు తెలియదు, మాకు బాబా చెప్ప లేదు అని అనద్దు. అందువలననే రోజూ చెప్తున్నాను. చెక్ (పరిశీలన), చేసుకోవడం అంటే ఛేంజ్ అంటే (పరివర్తన) అవ్వటం.

**సర్వశ్రేష్ట వ్యాపాంస్తులకు, సదా సర్వఖజానాలను సమయ ప్రమాణంగా కార్యంలో ఉపయోగించే విశాలబుద్ధి పిల్లలకు, సదా స్వయం మరియు సర్వులకు సంపన్న స్థితిని అనుభవం చేయించి అనుభవీగా తయారు చేసేటటువంటి అనుభవం యొక్క అధికారం కల్గిన పిల్లలకు సర్వశక్తివంతుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంగమయుగి బ్రాహ్మణ జీవితం యొక్క మూడు విశేషతలు ....14-12-87

**సేవలో తన యొక్క సహాయకారులు అయిన పిల్లలకు వరదాని సమయం యొక్క విశేషతలు చెప్తూ బుద్ధిమంతులకు బుద్ధిమంతుడు అయిన బాప్‌దాదా అన్నారు :-**

ఈరోజు బాప్‌దాదా సదా వెంట ఉండేవారు, సదా సహయోగులై, సేవలో సహాయకారులై సేవ చేసేవారు మరియు వెంట వెళ్ళే తన యొక్క శ్రేష్ట పిల్లలను చూసి హర్షిస్తున్నారు. వెంట ఉండేవారు అంటే సహజ మరియు స్వతహా యోగి ఆత్మలు. సదా సేవలో సహాయకారులై నడిచేవారు అంటే జ్ఞాని ఆత్మలు, సత్యమైన సేవాధారులు. వెంట వెళ్ళేవారు అంటే సమాన మరియు సంపన్న కర్మాతీత ఆత్మలు. బాప్‌దాదా పిల్లలందరు ఈ మూడు విశేషతలతో ఎంత వరకు సంపూర్ణంగా అయ్యారు అని పిల్లలందరిలో ఈ మూడు విశేషతలను చూస్తున్నారు. సంగమయుగి శ్రేష్ట బ్రాహ్మణ జీవితం యొక్క ఈ మూడు విశేషతలూ అవసరమే. జ్ఞాని ఆత్మ, యోగి ఆత్మ, బాబా సమాన కర్మాతీత ఆత్మ - ఈ మూడింటిలో ఒకవేళ ఒక విశేషత అయినా లోపం ఉండటం అంటే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతల యొక్క అనుభవీగా కాకపోవటం అంటే సంపూర్ణ బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం లేదా ప్రాప్తుల నుండి వంచితంగా ఉండిపోవటం. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలందరికీ సంపూర్ణ వరదానాన్ని ఇస్తారు. శక్తిననుసరించి యోగి అవ్వండి, శక్తిననుసరించి జ్ఞాని అవ్వండి అనే వరదానాన్ని ఇవ్వరు. సంగమయుగం అంటే కల్పమంతటిలో విశేష యుగం అందువలన ఈ యుగాన్ని అంటే సమయాన్ని కూడా వరదాని సమయం అని అంటారు; ఎందుకంటే వరదాత అయిన తండ్రి వరదానాలను పంచేటందుకు ఈ సమయంలోనే వస్తారు. వరదాత వచ్చిన కారణంగా సమయం కూడా వరదాని అయిపోయింది.

Created by Universal Document Converter